695) ధన్యాసి

ప|| తగు మునులు ఋషులు తపములు సేయగ | గగనము మోచియు గర్మము దెగదా ||

చ|| ధరణీధర మందరధర నగధర | చిరకౌస్తుభధర శ్రీధరా |
కరి గాచితి కాకము గాచితి నీ- | కరుణకు బాత్రము గలదిదియా ||

చ|| భవహర మురహర భక్తపాపహర | భువనభారహర పురహరా |
కవిసినవురుతమగద్దను మెచ్చితి- | వివల నీదయకు నివియా గురుతు ||

చ|| శ్రీవేంకటపతి శేషగరుడపతి | భూవనితాపతి భూతపతి |
గోవుల నేలితి కోతుల నేలితి | పావనపుగృపకు బాత్రము లివియా ||